దేవరుప్పుల : సీతారాంపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ సావిత్రి

పాలకుర్తిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్ : నమిలిగొండలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీటీసీ రజాక్‌యాదవ్

నర్మెట ఠాణాను పరిశీలిస్తున్న సీపీ అంబర్‌కిశోర్‌ఝా

ప్రజలకు ఇబ్బందులు కలుగనీయొద్దు

- **అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**
- **'ప్రజాపాలన' తనిఖీలో కలెక్టర్ శివలింగయ్య**

బచ్చన్నపేట/నర్మెట/తరిగొప్పుల/ చిల్పూరు, జనవరి 3 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్య లు తీసుకోవాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. బు ధవారం బచ్చన్నపేట మండలంలోని కొడవటూరులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, చివరి దరఖాస్తు తీసుకునే వరకు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ఇదిలా ఉండగా నక్కవానిగూడెం, రామచంద్రాపూ ర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎంపీడీవో రఘురామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు ఏలూరి మాధవీభాస్కర్‌రెడ్డి, సుంకె లక్ష్మీకనకయ్య, ఎంపీటీసీ సభ్యులు దూడల కనకయ్యగౌడ్, సర్పంచ్ గంగం సతీశ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ పర్మర్‌పింకేశ్‌కుమార్, తహసీల్దార్ విశాలాక్షి, ప్రజాపాలన ప్రత్యేకాధికారులు ఇస్మాయిల్, ఎంపీటీసీ నీల శైలజారమేశ్, ఉప సర్పంచ్ రమేశ్, పంచాయతీ కార్యదర్శి రూపాచైతన్య, సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ రాజ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర్, నాయకులు కరికె కరుణాకర్, మల్లం శ్రీనివాస్, గంగం బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రె డ్డి, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నర్మెట మండ లం హనుమంతాపూర్‌లో నిర్వహించిన గ్రామ సభకు సర్పం చ్ పగడాల విజయానర్సయ్య అధ్యక్షత వహించగా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ హాజరయ్యా రు. దరఖాస్తుదారులు, అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్లు దామెదర్‌రావు, జడ్పీ సీఈవో అనిల్, ఎంపీడీవో ఖాజా నయీమొద్దీన్, తహసీల్దార్ మహిపాల్, ఏపీఎం రవి, ఏపీవో రమాదేవి పాల్గొన్నారు. తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి, బొత్తలపర్రెలో ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అభయ హస్తం పథకం లో దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. జిరాక్స్ కేంద్రాలు, మీసేవ సెంటర్లలో దరఖాస్తులు కొనుగోలు చేయొద్దని కోరారు. ఈ నెల 6వ తేదీ వరకు ప్రజలు దరఖాస్తులు ఇవ్వొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్, ప్రత్యేక అధికారులు నాగులు, డాక్టర్ నార్సయ్య, దామోదర్‌రావు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు అమిరిశెట్టి వీరేందర్, భూక్యా కమల, నాయకులు భూక్యా రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలివేరు సంపత్, గాలి రాజు పాల్గొన్నారు. చిల్పూరు మండలం కొండాపూర్, లింగంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. హెల్ప్‌డెస్క్‌లను వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లోడెం రజితారవీందర్, ఎద్దునూరి రవీందర్, తహసీల్దార్ సరస్వతి, మండల స్పెషల్ ఆఫీసర్ రమేశ్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, డీటీ విమల, ఎంపీవో మాధుసూదనాచారి, ఆర్‌ఐ కల్వల శ్రీనివాస్, హెచ్‌ఈవో బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బచ్చన్నపేట : కొడవటూరులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ టౌన్‌లో..

జనగామ చౌరస్తా : 'ప్రజాపాలన'లో భాగంగా ఐదో రోజు బుధవారం జనగామ పట్టణంలోని 10, 14, 25, 28వ వార్డుల్లో ప్రజల నుంచి మొత్తం 2,355 దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి తెలిపారు. ఇందులో 1821 దరఖాస్తులు ఆరు గ్యారెంటీల పథకానికి సంబంధించినవి కాగా, మరో 534 దరఖాస్తులు రేషన్‌కార్డు, ఇతరాత్రా వాటికి సంబంధించినవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీల శ్రీజ, పేర్ని స్వరూప, ఊడ్గుల శ్రీలత, మహ్మద్ సమద్ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసేవారు సమగ్ర వివరాలతో ఫారాలు అందించాలని జడ్పీసీఈవో అనిల్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని సిద్దెంకి, చీటకోడూరు, పెద్దరాంచర్ల, యశ్వంతాపూర్‌లో జనగామ ఆర్డీవో మేరశీకృష్ణతో కలిసి ప్రజాపాలన ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ వరకూ దరఖాస్తులు అందజేయొచ్చని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఎంపీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, ప్రత్యేక అధికారులు చౌడేశ్వరి, నరేంద్ర, సర్పంచులు కొత్త దీపక్‌రెడ్డి, ఏళ్ల సుజాత, సుంకరి నిర్మల, గండి లావణ్య, ఎంపీటీసీ కొమ్ము సుజాత, అధికారులు భిక్షపతి, అనిల్, సౌమ్య, మధు, ప్రఫుల్ రెడ్డి, శ్రీకాంత్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : అభయ హస్తంలోని ఐదు పథకాలకు ప్రజల నుంచి అధికారులు దరఖాస్తుల స్వీకరిస్తున్నారు. బుధవారం మండలంలోని సముద్రాలలో 656 దరఖాస్తులు, తానేదార్‌పల్లిలో 290, నమిలిగొండలో 669, పాంనూర్‌లో 850 దరఖాస్తులు వచ్చాయని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి తెలిపారు. మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, జడ్పీటీసీ రవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ విజయ్ కుమార్, ఎంపీవో సుధీర్ కుమార్, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, ఏపీవో ప్రేమ య్య, ఆర్‌ఐ రవీందర్, ఏపీఎం కుమారస్వామి, సర్పంచ్‌లు గుండె విమల, గాదె చంద్రయ్య, డ్యాగల ఉప్పలస్వామి, కోతి రాము లు, సీహెచ్‌వో కిషన్‌రావు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కొత్త రేషన్ కార్డుల కోసం పలువురు తెల్ల కాగితంపై రాసి వినతిపత్రాలు సమర్పించారు. మరోవైపు మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, వంట గ్యాస్ కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆకుల గీత, నిర్మల, సుజాత, సీఏలు మంజుల, శోభ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని నేలపోగుల, లింగాలఘనపురంలో బుధవారం ప్రజాపాలన కొనసాగింది. లింగాలఘనపురంలో ప్రజల నుంచి 925 దరఖాస్తులు, నేలపోగులలో 473 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో స్పెషలాఫీసర్లు లత, శంకరయ్య, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్, సర్పంచ్‌లు సాదం విజయమనోహర్, దూసరి గణపతి, ఎంపీటీసీలు కేమిడి భిక్షపతి, గుగ్గిళ్ల నర్సయ్య, ఉపసర్పంచ్ కేమిడి కవితావెంకటేశ్, ఏఈలు శంకరయ్య, శ్రీనివాస్, రోహిణి, ఝాన్సీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి, ఏవో వెంకటేశ్వర్లు, ఏపీఎం శంకరయ్య పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని సీతారాపురం, నల్లకుంట తండా, పడమటి తండా(డీ), రామచంద్రాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. సీతారాంపురంలో సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఎంపీపీ బస్వ సావిత్రి ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. బుధవారం వరకు 10,115 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో ఉమామహేశ్వర్ తెలిపారు. సీతారాంపురంలో 608 దరఖాస్తులు, నల్లకుంట తండాలో 55, పడమటి తండా(డీ)లో 120, రామచంద్రాపురంలో 155 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. జనరల్ కౌంటర్లో ఇతర సమస్యలపై 1,766 దరఖాస్తులు వచ్చాయన్నారు.

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

వరంగల్ సీపీ అంబర్‌కిశోర్‌ఝా

నర్మెట/ తరిగొప్పుల, జనవరి 3 : పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా అన్నారు. నర్మెట పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్మెట సర్కిల్ పరిధిలో కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆయన కోరారు. చట్టవ్యతిరేకంగా ప్రవర్తించేవారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జనగామ డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి సీఐ సాయి రమణ, జనగామ సీఐ శ్రీనివాస్‌యాదవ్, ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్‌యాదవ్ ఉన్నారు.

ఇదిలా ఉండగా తరిగొప్పుల పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఠాణాలో నమోదైన కేసులతో పాటు రికార్డుల నిర్వహణ, రౌడీషీటర్ల బైండోవర్, కౌన్సెలింగ్ వివరాలను స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జనగామ, నర్మెట సీఐలు సాయిరమణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'అదనంగా వసూలు చేస్తే కఠిన చర్యలు'

బచ్చన్నపేట, జనవరి 3 : ప్రజాపాలనలో భాగంగా ఆధార్, రేషన్‌కార్డుల జిరాక్స్‌లకు వచ్చే ప్రజల నుంచి జిరాక్స్ యజమానులు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విశాలాక్షి హెచ్చరించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లకు రూ.3తీసుకోవాలన్నారు. అదనంగా వసూలు చేస్తే జిరాక్స్ యజమానులకు జరిమానా విధిస్తామన్నారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి ఇస్మాయిల్, కార్యదర్శి రూపాచైతన్య ఉన్నారు.

'చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలి'

బచ్చన్నపేట, జనవరి 3 : టీ-పీసీసీ అధికార ప్రతినిధి, జనగామ నియోజకవర్గ నాయకుడు మొగుళ్ల రాజిరెడ్డి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని హై దరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, బచ్చన్నపేట, జనగామ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనికి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు రాజిరెడ్డి వెల్లడించారు.

సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మొగుళ్ల రాజిరెడ్డి

నిలిచిన 'ధరణి' సేవలు..

లింగాలఘనపురం, జనవరి 3 : మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ధరణి వెబ్‌సైట్ సేవలు బుధవారం నుంచి నిలిచి పోయాయి. భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలనుకునే వారికి సైట్ ఓపెన్‌కావడంలేదు. తహసీల్ కార్యాలయంలో ఓ రిజిస్ట్రేషన్‌కు స్లాట్ బుక్‌కాగా, ఓటీపీ నంబర్ రాకపోవడంతో వాయిదా పడింది. ప్రజాపాలన అనంతరం ప్రభుత్వం ధరణి స్థానంలో మార్పులు చేర్పులతో భూమాత వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తారని సమాచారం.

'ప్రజాపాలన'లో సర్పంచ్‌పై ఫిర్యాదు

లింగాలఘనపురం, జనవరి 3 : మండలంలోని నేలపోగులలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలనలో సర్పంచ్ దూసరి గణపతిపై ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఫిర్యాదు చేశారు. గ్రామానికి సుమారు రూ.3 కోట్లు నిధులు మంజూరవగా, వాటి వివరాలు ప్రజలకు తెలుపకుండా సర్పంచ్ ఇష్టారాజ్యంగా వినియోగించాడని ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సురేందర్‌నాయక్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ విషయమై సర్పంచ్ దూసరి గణపతి మాట్లాడుతూ తను అవినీతికి పాల్పడలేదని, కొందరు కావాలనే ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-AII

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

CHANGE OF NAME
I, DUDIPALA RAMREDDY (New Name) Previously called DUDIPALA RAMU (Old Name), R/o H.No. 4-74, Vill: Mailaram, Mdl: Shyampet, Hanumakonda Dist.-506319. T.S India and solemnly declare.

CHANGE OF NAME
I, ALTAF AHMED MOHAMMED, F/o. ARHAM AHMED (Given name), and MOHAMMED (Surname) holding Passport No. V6804434 issued at RIYADH, SAUDI ARABIA, on 07/06/2022, hereby announce to change my minor son's name as ARHAM ALTAF (Given name), and MOHAMMED (Surname) R/o. H.No. 3-1-259, Kakatiya Colony, Hanamkonda, Warangal, TS., India for all future purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, జనవరి 3 : గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, ఇందుకోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఎన్నారై డాక్టర్ హనుమండ్ల రాజేందర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు రూ.20లక్షలతో కొనుగోలు చేసిన అంబులెన్స్‌ను కుటుంబ సభ్యులు హనుమండ్ల ఝాన్సీరెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆమె అందజేశారు. కాం గ్రెస్ శ్రేణులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు నియోజకవర్గ ప్రజలు చేయూత అందించాలని కోరారు. మండలాల్లోని ప్రభుత్వ దవాఖానలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పదవులున్నా లేకున్నా మా కుటుంబం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తుందని ఆమె తెలిపారు. ఈ నెల 8న తొర్రూరు మండలం గుర్తూరులో 74ఎకరాల్లో యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సావిత్రీబాయి జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు. మంచుప్పులకు చెందిన దళితులు డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలకు పంచాలని సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రశాంత్, సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, వైద్యులు దువ్వల లింగమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పులి గణేశ్, జలగం కుమార్, అడ్డూరి రవీందర్‌రావు, అనుముల మల్లారెడ్డి, మాచర్ల పుల్లయ్య, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీలానాగయ్య, సలేంద్ర వెంకన్న, బైరి భార్గవ్, గడ్డం యాకసోమయ్య పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పారిశుధ్యంపై అధికారుల చర్యలు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

జనగామ రూరల్, జనవరి 3: మండలంలోని సిద్దెంకి, పెంబర్తి గ్రామాల్లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు వాటర్‌ట్యాంకు పాకురు పట్టిన విషయమై ఈనెల 1న 'నమస్తే తెలంగాణ'లో 'వామ్మో.. ఇది వాటర్ ట్యాంకేనా..' శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. బుధవారం సిద్దెంకిలోని వాటర్ ట్యాంక్‌ను, పెంబర్తి 9 వార్డులో డ్రైనేజీ పనులను పూర్తి చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.


శుభ్రపరిచిన వాటర్ ట్యాంకు

సుష్మకు ఓయూ డాక్టరేట్

జనగామ చౌరస్తా, జనవరి 3 : జనగామ పట్టణానికి చెందిన ధర్మ సుష్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఓయూ తెలుగు విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కాకునూరి సూర్యనారాయణమూర్తి పర్యవేక్షణలో 'సిద్దిపేట జిల్లా సాహిత్యం-ఒక పరిశీలన' అనే అంశంపై సుష్మ పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్‌ను ప్రకటించారు.

భార్య మృతిని తట్టుకోలేక భర్త ఆత్మహత్య

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 3: భార్య మృతిని తట్టుకోలేక ఆవేదనతో భర్త బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని చాగల్లులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చాగల్లు గ్రామానికి చెందిన లొంక వెంకటయ్య (57)కు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. పిల్లల వివాహాలు జరిగాయి. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న వెంకటయ్య భార్య లొంక అండాలు గుండెపోటుతో నెల రోజుల క్రితం మృతి చెందింది. రెండు రోజుల క్రితం భార్య నెల మాషికం నిర్వహించాడు. ఈ క్రమంలో ఆవేదనతో వెంకటయ్య బుధవారం ఉదయం పురుగుల తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన బంధువులు బాధితుడిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడని స్థానికులు తెలిపారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి

పాలకుర్తి రూరల్, జనవరి 3 : తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన దర్దేపల్లిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గిరగాని యాకయ్య(46)రోజు వారీ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కాడు. మోకు జారి కిందపడ్డాడు. దీంతో అతడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు మూల వెంకటేశ్వర్లు, గిరగాని సమ్మయ్య, కమ్మగాని నాగన్న ప్రభుత్వాన్ని కోరారు.

రేషన్‌కార్డులకు ఈ-కేవైసీ తప్పనిసరి

ఈనెలాఖారులోగా పూర్తి చేయాలని అధికారుల ఆదేశాలు

పాలకుర్తి, జనవరి 3 : రేషన్‌కార్డుదారులు ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేందర్‌సింగ్ నుంచి తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. రెండు నెలలుగా రేషన్‌కార్డులకు ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీంతో రేషన్ కార్డుదారులంతా సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి వేలిముద్రలు వేసి ఈకేవైసీ చేయిస్తున్నారు. మొన్నటి వరకు తుది గడువు ఏమీ లేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ-కేవైసీకి ఈనెల 31 వరకు గడువు విధించింది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 68శాతం మేరకు రేషన్‌కార్డుదారులు ఈకేవైసీ పూర్తి చేసినట్లు సమాచారం. ఆహారభద్రత కార్డులోని సభ్యులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించాలని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా పొరుగు రాష్ట్రాలు, విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు ఈ-కేవైసీ చేయించాలంటే ఎలా సాధ్యమవుతుందని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని పలువురు కోరుతున్నారు.

న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన

లింగాలఘనపురం, జనవరి 3 : న్యాయం చే యాలని కోరుతూ మృతదేహంతో కుటుంబ సభ్యు లు, బంధువులు ఆందోళన నిర్వహించిన ఘటన మం డలంలోని పాలకుర్తి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని వడిచ ర్ల పెట్రోలుబంక్ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో మానుకోట జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన కేలోత్ నరేశ్ మృతి చెం దిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో బుధవా రం జనగామ దవాఖానలో మృతదేహానికి పోస్టుమార్టం చేస్తున్న సమయంలో మృతుడి బంధువు లు, స్నేహితులు అక్కడికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణమైన వనపర్తికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్, ఓనరు పప్పు కేశవరెడ్డితో నష్టపరిహారం విషయమై చ ర్చలు జరిపారు. సఫలంగాక పోవడంతో అంబులెన్సులో మృతదేహాన్ని తీసుకెళ్లి పాలకుర్తి క్రాస్ రో డ్డు వద్ద ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న రూ రల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆందోళనకారులను శాం తింప చేశారు. పరిహారం విషయమై కోర్టు ద్వారా తేల్చుకోవాలని కోరారు. ఆందోళన నిర్వహించిన ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

ఆటోయూనియన్ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయం

చిల్పూరు, జనవరి 3 : చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తండ్రి తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు పొట్లపల్లి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం పల్లగుట్టలోని ఆటోయూనియన్ సభ్యులకు బుధవారం రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, గ్రామ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చల్లారపు శ్యామ్‌సుందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పేరాల సుధాకర్, జాన్ పాల్, కిట్టు, ఆటోయూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

'సేవాలాల్ జయంతి రోజును సెలవుగా ప్రకటించాలి'

జనగామ చౌరస్తా, జనవరి 3 : బంజారాల ఆరాధ్య దైవం క్రాంతికారి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని వచ్చే నెల 15న రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని జిల్లా బంజారా సేన నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుహాసినికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అనిల్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 50లక్షల జనాభా ఉన్న బంజారాల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, తరుణ్, సుమన్ చౌహాన్ పాల్గొన్నారు.

రామవరం యువతికి సావిత్రీబాయిపూలే అవార్డు

హైదరాబాద్‌లో అవార్డు స్వీకరిస్తున్న బాల్నె విమల

కొడకండ్ల, జనవరి 3 : మండలంలోని రామవరం గ్రామానికి చెందిన బాల్నె విమలకు సావిత్రీబాయిపూలే అవార్డు లభించింది. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన సావిత్రీబాయిపూలే జయంతి వేడుకల్లో విమలకు పురస్కారాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవంలో బాల్నె విమలకు బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, వయోజన విద్య స్టేట్ డైరెక్టర్ బండి సాయన్న చేతుల మీదుగా అందజేశారు. విమ ల తన ప్రాంతంలోని పిల్లలకు కొన్నేళ్లుగా ఎలాంటి పారితోషికం లేకుం డా చదువు చెబుతున్నది. దీనిని గుర్తించి ఆమెకు అవార్డు అందజేసిన ట్లు సాయన్న తెలిపారు. బాల్నె విమ ల మాట్లాడుతూ తన కృషికి గుర్తింపు లభించడం హర్షణీయమన్నారు.

సావిత్రీబాయిపూలేకు నివాళి..

జనగామ చౌరస్తా : జనగామ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల (జిప్స్)తో పాటు జిల్లా కోర్టు ఆవరణ, ఐద్వా, దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కా ర్యక్రమంలో జిప్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ గెస్ట్ ఫ్యాకల్టీ దేవరశెట్టి రజిత, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ వి జయ్, డాక్టర్ స్టాలిన్, రాము, ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, పందిళ్ల కల్యాణి, బూడిద అం జమ్మ, సుగుణ, ఎల్లమ్మ, లక్ష్మి, ప్రభావతి, ప్రశాంతి, సుగుణ, పద్మ, లక్ష్మి, సుకన్య, పుష్ప, న్యాయవాదులు జ్యోత్స్న, నరేందర్, కుమార్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, కొన్నె సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, నాయకులు పస్తం నర్సింహులు, మనోహర్, రామచంద్రం, వెంకటేశంగుప్తా, సందెల రాము, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని వెలుగు పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు కృష్ణవేణిని సన్మానించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పడమటి భాస్కర్, చిలుముల కృష్ణ, చెరిపల్లి కుమార్, యాదగిరి, సమీర్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న లేగదూడల పట్టివేత

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 3 : సిరిసిల్ల జిల్లా వేములవాడ నుంచి తొర్రూరు మండలం జీకే తండాకు డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న 24 లేగ దూడలను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఏఎస్సై రాజమౌళి, కానిస్టేబుళ్లు యాకయ్య, నరేశ్‌తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా డీసీఎంలో లేగదూడలను తరలిస్తుండగా గమనించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తొర్రూరు మండలం జీకే తండాకు చెందిన అజ్మీరా సంతోష్, పాలకుర్తి మండలం కొండాపూర్‌కు చెందిన లకావత్ భాస్కర్, సిరిసిల్లా జిల్లా వేములవాడ మండలం సంకెపల్లికి చెందిన డీసీఎం డ్రైవర్ పెరుగు రమేశ్ వారి వద్ద ఎలాంటి పర్మిషన్ లేకుండా లేగ దూడలను తరలిస్తున్నారని ఎస్సై నాగరాజు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

చిల్పూరు, జనవరి 3 : మండలంలోని చిన్నపెండ్యాల శివారులోని బ్రిడ్జి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పుండ్రు రాజిరెడ్డి (48) మృతి చెందాడు. ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపెండ్యాలకు చెందిన రాజిరెడ్డి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా కారు ఢీకొనడంతో మృతి చెందాడని వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.